# సత్యవాక్కు

# The Word of Truth

## మీకొక సదవకాశము!

క్రీస్తు సంఘములు సమర్పించుచున్న 'సత్య వాణి' యను రేడియో కార్యక్రమముద్వారా లక్షలాది ప్రజలు గొప్ప ఆత్మీయ మేలులను పొంది యున్నారు. మరికొందరు మేము ప్రచురించిన తెలుగు పుస్తకములద్వారా మేలుపొంది యున్నారు.

మీరు బైబిలు సత్యములను సులువుగా గ్రహించు నిమిత్తము మేము ముద్రించిన సత్యవాణి రేడియో ప్రసంగములు, తదితర పుస్తకములు 25 రకములు మావద్ద ఉన్నవి. అవియేగాక రాబోవు రెండు సంవత్సరములలోను సత్యవాక్య మాసపత్రికను మీరు క్రమముగా పొందవలెనంటే ఈ దిగువ చిరునామాకు రూ 10/- లు మాత్రము పోస్టేజీ ఖర్చులకు పంపించి మీ పేరు నమోదు చేయించుకొనండి! మీ యింటిలో ఒక మినీ క్రైస్తవ గ్రంధాలయాన్ని తెరవండి !!

**SATYAVANI**
(P.O. Box 80) Seshagiri Rao St.
KAKINADA–533 004

గమనిక :- మీరు M.O. పంపునప్పుడు, మాకు ఉత్తరములు వ్రాయునప్పుడు, మీ అడ్రసులో మార్పు కలిగినప్పుడు మీ సత్యవాక్య నంబరును మాకు తెలియజేయండి. ఇది అత్యవసరం !!

రాజన్ ఎలక్ట్రిక్ ప్రెస్, కాకినాడ.

# సత్యవాక్కు

## క్రైస్తవ మాసపత్రిక

పోస్ట్ బాక్స్ - **80,** కాకినాడ - **533 001**

ఎడిటర్ : జె. సి. ఛోటే

మేనేజింగ్ ఎడిటర్ : జాషువా గూటం

సంచిక **8** మార్చి **1984** సంపుటి **4**


# సంపాదకీయము

## "యేసు నామ ప్రజలకు" కొన్ని ప్రశ్నలు

*(Some Questions for "Jesus Only" People)*

కొత్త ఢిల్లీలో **"The Jesus Only People"** అని ఒక చిన్న గుంపు ఉంది. ప్రపంచంలో ఇతరచోట్ల ఇంకా కొంతమంది ఉన్నారు. వారు ఈ పేరుతో ఎందుకు పిలువబడుతున్నారంటే, యేసే దేవుడు, క్రీస్తు, పరిశుద్ధాత్ముడు అని వారు చెబుతారు. మరో మాటలో చెప్పాలంటే, దైవత్వంలో ముగ్గురు వ్యక్తులు ఉన్నారని వారు నమ్మరు.

చెప్పాలంటే విచారం, వీరికి లేఖనాలు సరిగ్గా తెలియవు. మూల భాషలు రావు. వారు పెంతెకొస్తు గుంపులోనుంచి వచ్చారు. వారి నాయకుడు కేవలం బైబిలుకు విరుద్ధమైన విషయాలనే నేర్చుకొన్నాడు. వారు సంఘంగా కూడుతారు, యేసు పేరును వల్లిస్తారు గాని, ఆయన నామాన్ని ఘనపరచని సంఘములో సభ్యులై యున్నారు. వారిలో ఎక్కువ మంది ఇతర మతశాఖల్లో ఇమడలేక వచ్చినవారే. వారు

ఇలాంటి వారిపట్ల జాలి చూపుతారు. క్రమక్రమంగా వారి తప్పుడు బోధను వీరికి పరిచయం చేస్తారు. తమపట్ల ఎంతో ఆసక్తి చూపుతున్నారు కాబట్టి, ఆ క్రొత్తవారికి వీరి బోధను ద్వేషించ బుద్ధి పుట్టదు.

ఈ ప్రజలను కొన్ని ప్రశ్నలు అడుగుదామనుకొంటున్నాను.

1) పాతనిబంధన వ్రాయబడిన మూలభాష హెబ్రీలో, ఆదికాండము 1:1 లో దేవుడు అంటే దేవుడైన తండ్రి, దేవుడైన కుమారుడు, దేవుడైన పరిశుద్ధాత్ముడు అని మీకు తెలుసా? ఆది 1:26 గమనించండి. "దేవుడు - మన స్వరూపమందు మన పోలిక చొప్పున నరులను చేయుదము" అన్నాడు. అదే యోహాను 1:1-3 లో మనం చదువుతాము. "ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవుని యొద్ద ఉండెను, ఆ వాక్యము దేవుడై యుండెను, ఆయన ఆదియందు దేవునియొద్ద ఉండెను. సమస్తమును ఆయన మూలముగా కలిగెను, కలిగియున్న దేదియు ఆయన లేకుండ కలుగలేదు". ఇంకా చదవండి. ఆ వాక్యమే క్రీస్తు అని తెలుస్తుంది. మరి ఆయన దేవుడెలా అయ్యాడు? ఆయన తన తండ్రియైన దేవునితో సమానుడు. ఆయన దేవుడే. అందువలన ఆయన ఆదియందు దేవునితో కూడా వున్నాడు, ఆయన ద్వారా, ఆయన మూలముగా సమస్తము కలుగజేయబడినది. ఇదే కొలస్స 1:16 లో మరల చెప్పబడింది.

2) దేవుడు లోకము నెంతో ప్రేమించి, తన కుమారుని స్త్రీ గర్భమున పుట్టి, మానవ రూపము ధరించుటకు లోకమునకు పంపెనని మీకు తెలుసా? యోహాను 3:16 లో దేవుడీ లోకము నెంతో ప్రేమించి తన ఏకైక పుత్రుని పంపాడని చదువుచున్నాము. పౌలు అంటున్నాడు, "కాలము పరిపూర్ణమైనప్పుడు దేవుడు తన కుమారుని పంపెను. ఆయన స్త్రీయందు పుట్టి... ధర్మశాస్త్రమునకు లోబడిన

వాడాయెను" (గలతీ 4:4). మత్తయి 1 లో మరియు పరిశుద్ధాత్మ ద్వారా యేసును ఈ లోకములో కనిన వృత్తాంతం మనం చూస్తున్నాము.

3) పరలోకంలో తండ్రి మాట్లాడుచుండగా, పరిశుద్ధాత్ముడు పావురంవలె ఆకాశంనుండి తనమీదికే దిగి వస్తుండగా, యేసు అదే సమయంలో బాప్తిస్మం ఎలా పొందగలిగాడు ? "యేసు మాత్రమే" అనే ప్రజలు యేసును వెర్రివాడిని చేస్తున్నారు. కాని బైబిలును యథాతథంగా చదివితే క్రీస్తు వెర్రివాడు కాడు. మనిషి లేఖనాన్ని వక్రంగా చిత్రించి, వ్యాఖ్యానాలు చేసినపుడే హాస్యాస్పదం అవుతుంది. యేసే దేవుడు, క్రీస్తు, పరిశుద్ధాత్ముడు అని తేలికగా చెప్పేయొచ్చు కాని తెలివిగలవాడు లేఖనం చదివితే అలా వుండదు. యేసు బాప్తిస్మం గురించి ఏం చెప్పబడిందో గమనించండి. "యేసు బాప్తిస్మము పొందిన వెంటనే నీళ్ళలోనుండి ఒడ్డుకు వచ్చెను. ఇదిగో ఆకాశము తెరువబడెను, దేవుని ఆత్మ పావురమువలె దిగి తన మీదికి వచ్చుట చూచెను. మరియు ఇదిగో ఈయనే నా ప్రియ కుమారుడు, ఈయనయందు నేనానందించుచున్నానని యొక శబ్దము ఆకాశము నుండి వచ్చెను" (మత్తయి 3:16, 17). ఇక చెప్పవలసినదేముంది ?

4) యేసు తాను తండ్రికి ప్రార్థించిన ప్రతిసారీ తనకే ప్రార్థించుకొన్నాడని మీ అర్థమా ? లూకా 6:12 లో యేసు ఆ రాత్రంతా దేవునికి ప్రార్థించినట్లు మనం చదువుతాము. యోహాను 14 : 16 లో తండ్రి ఆదరణకర్తను పంపేలా వేడుకొంటానని యేసు చెప్పాడు. ఆ ఆదరణకర్త పరిశుద్ధాత్ముడే (యోహాను 14:26). ఈ సందర్భాలలో యేసు అబద్ధమాడాడా ? ... ఈ విషయాలలో దేవుని వాక్యం ప్రక్కత్రోవలు పట్టిస్తున్నదా ?

5) దేవుడు, క్రీస్తు, అపొస్తలులు, విశ్వాసులు ఐక్యంగా వుంటారు. ఒక్కటై వుంటారు. అయితే వీరంతా వేర్వేరు వ్యక్తులేనని అర్థం చేసుకోగలరా ! ఐతే, దేవుడు క్రీస్తు కూడా వేర్వేరు వ్యక్తు

లైనప్పటికీ ఏకమై యున్నారని అర్థం చేసికోగలుగదా. యోహాను 17:3 లో క్రీస్తు "అద్వితీయ సత్యదేవుడవైన నిన్నూ, నీవు పంపిన యేసుక్రీస్తును ఎరుగుటయే నిత్యజీవము" అన్నాడు. యోహాను సువార్తలో ఇంకా చాలాచోట్ల దేవునిగురించి, దేవుని దగ్గరనుంచి తాను విధంగా దిగివచ్చిందీ చెప్పాడు. దేవుని చిత్తాన్ని చేయటానికే తాను వచ్చానని చెప్పాడు. ఇంకా... ఇంకా...

6) మత్తయి 28:19 లో యేసు తన శిష్యులతో సర్వ జాతుల వారికి తండ్రి, కుమార, పరిశుద్ధాత్మల నామములోనికి బాప్తిస్మ మివ్వండి అని ఆజ్ఞాపించాడు. దాని అర్థం ఏమిటి? యేసే ఈ ముగ్గురూ అయితే, మిగతావారి పేర్లు ఎందుకు సూచించాడు? "యేసు నామము లోనికి బాప్తిస్మం ఇవ్వండి" అని ఎందుకు చెప్పలేదు?

7) పెంతెకొస్తునాడు పేతురు యేసు నామంలోకి లేక ఆయన అధికారము చొప్పున బాప్తిస్మం పొందండి అని ఆజ్ఞాపించాడు. అది యేసు ఆజ్ఞాపించిన బాప్తిస్మమే కదా? ఆయన ఏమి ఆజ్ఞాపించాడు? తండ్రి, కుమార, పరిశుద్ధాత్మల నామములోనికి బాప్తిస్మం యివ్వండి అన్నాడు. ఒకడు ప్రభువుకు విధేయుడైనప్పుడు ఇది చేయవద్దా?

8) ఎఫెసీ 4:1-6 లోని ఒక్కడే ప్రభువు, ఒక్కడే దేవుడు ఒక్కడే ఆత్మ ఎవరు? క్రీస్తే దేవుడు, ప్రభువు, ఆత్మ అయితే పౌలు ఈ ముగ్గురినీ ఎందుకు సూచించాడు?

9) సిలువమీద క్రీస్తు చనిపోయాడు. ఆయనే దేవుడు, ప్రభువు, పరిశుద్ధాత్ముడు అయితే - దేవుడు, క్రీస్తు, పరిశుద్ధాత్మ ముగ్గురూ ఒకేసారి చనిపోయి, మూడు రాత్రులు, మూడు పగళ్ళు సమాధిలో చనిపోయి వున్నారని దీని అర్థమా? ఆ మూడు రాత్రింబగళ్ళూ దేవుడు, క్రీస్తు, పరిశుద్ధాత్మలు లేకుండానే ప్రపంచం మనగలిగిందా?

10) క్రీస్తు పరలోకానికెళ్ళగానే ఎవరి ప్రక్కన కూర్చున్నాడు? స్తెఫను రాళ్ళతో కొట్టబడి చనిపోతూ, దేవుని కుడిప్రక్కన ఎవరు

నిలబడి ఉండటం చూచాడు? క్రీస్తు దేవుని కుడిప్రక్కన నిలబడి వుండటం చూచానని అతను చెప్పలేదా? (అ. కా. 7:56). లేఖనాలు అబద్ధమాడుతున్నాయా? దేవుడు "నా ప్రక్కన నేనే కూర్చున్నానని" చెబుతున్నాడా?

"యేసునామ ప్రజలారా", నిజానికి ఇవి మిమ్మల్ని అడిగే ప్రశ్నలలో కొన్ని మాత్రమే. మీ సమస్య ఏమిటంటే, మీరు సత్యం చూడకుండా మీ కళ్ళు మూసుకొన్నారు. మీ యిష్టం వచ్చినట్లు లేఖనాలను మార్చుకొన్నారు. అక్కడ ఒక దోషముంది. స్నేహితులారా, మీ బోధలో దోషమున్నది. అది అబద్ధ బోధ. అది లేఖన పరీక్షకు నిలబడలేదు. మీరు దీనిని అంగీకరిస్తారని నేననుకొనుట లేదు. ఎందుకంటే మీరిప్పటికే మీ మనస్సులు సిద్ధంచేసికొని వున్నారు. ఇది ఇతరులందరికీ ఒక హెచ్చరిక. మీరు చేయవలసిందంతా ఏమిటంటే, లేఖనాలు చదివి వాటిని ఉన్నదున్నట్లే అంగీకరించండి. అదే సరిచేస్తుంది. ఆ పని చెయ్యండి.

---

## విమోచన
## *(Redemption)*

విమోచన అనగా విముక్తి. సుమారు 200 సం॥లు బ్రిటిష్‌వారు మన దేశాన్ని పరిపాలించారు. ఎట్టకేలకు 1947 ఆగష్టు 15వ తేదీన వారి అధికారము నుండి విముక్తి చెంది స్వతంత్ర భారతదేశములో అడుగు పెట్టి యున్నాము.

వార్తాపత్రికలలో తరచు హైజాకింగ్ (విమాన దారిమళ్ళింపు) వార్తలు కనిపిస్తూ ఉంటాయి. ప్రయాణీకులతో బయలు దేరిన విమానాన్ని దుండగులు గమ్యాన్ని చేరనియ్యకుండా దారి మళ్ళించి కొన్ని కోర్కెలు కోరుతూయుంటారు. ప్రాణాలర చేతిలో పెట్టుకుని గడిపిన

ప్రయాణీకులకు ఆ దుండగుల బారినుండి చివరకు విముక్తి లభించగానే మనస్సు ఆనందముతోనూ, సంతోషముతోనూ గంతులువేయుట మనము చూడగలము.

ఒక దొంగకు న్యాయస్థానము శిక్ష విధించిందంటే ఆ శిక్షా కాలము పూర్తగువరకు కటాకటాల గదిలో మగ్గవలసిందే. ఆ తరు వాతే ఆ గది నుండి అతడికి విముక్తి.

ఇహలోక సంబంధమైన సంగతులను గూర్చి ఇలా చెప్పుకుంటూ పోతే కోకొల్లలుగా కనిపిస్తూ ఉంటాయి. అందుచేత ఆ సంగతులకు స్వస్తి చెప్పి పరలోక సంబంధమైన సంగతులను గూర్చి పరిశీలన చేద్దాము.

ఈ లోకము పాపమనే రోగముతో ప్రబలివుంది. ప్రతీవాడు నడినెత్తిని పాపమనే వ్యాధిని కలిగియున్నాడు. అందరును త్రోవ తప్పి యేకముగా పనికిమాలిన వారు అయ్యారు. ఏ భేదమును లేకుండా అందరును పాపము చేస్తున్నారు. "పాపము చేయు ప్రతి ఒక్కరు పాపమునకు దాసులే. పాపము చేయువాడు ఆజ్ఞను అతిక్రమించును. ఆజ్ఞాతిక్రమమే పాపము" (1 యోహాను 3:4). "పాపము చేయు వాడే మరణము నొందును" (యెహెజ్కేలు 18:20). "ఒక మనుష్యునిద్వారా పాపమును, పాపము ద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవే శించెనో, ఆలాగుననే మనుష్యులందరు పాపము చేసినందున మరణము అందరికిని సంప్రాప్తమాయెను" (రోమా 5:12) అని దేవుని వాక్యము బోధించుచున్నది. అందుచేత పాపము చేయు ప్రతి ఒక్కనికి దాని నుండి విముక్తి కావాలి. ఈ విముక్తి ఎలా లభిస్తుంది?

## దేవుని సంకల్పం పాపులను రక్షించడం

"ఆమె యొక కుమారుని కనును. తన ప్రజలను వారి పాపముల నుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు యేసు అను పేరు పెట్టుదు

వసెను. యేసు అను మాటకు 'రక్షకుడు' అని అర్థము" (మత్తయి 1:21). యేసుక్రీస్తు మానవులందరి పాపములు పోవు నిమిత్తము తన రక్తమును సిలువ మరణంద్వారా కార్చి వారిని విమోచింపజేసినట్టు పరిశుద్ధగ్రంథం చెప్పుచున్నది. "ఇదిగో లోక పాపమును మోసికొనిపోవు దేవుని గొఱ్ఱెపిల్ల" (యోహాను 1 : 20) అని చూడగలము. అంతే కాకుండా "పాపములను తీసివేయుటకై ఆయన ప్రత్యక్షమాయెనని మీకు తెలియును. ఆయనయందు పాపమేమియు లేదు" (1 యోహాను 3:5). "ఈయన అందరికొరకు విమోచన క్రియ ధనముగా తన్ను తానే సమర్పించుకొనెను" (1 తిమోతి 2 : 6). ఎందుచేత ననగా "మనము పాపముల విషయమై చచ్చినవారమై యుండగా ఆయన తన రక్తముతో విమోచింపజేసెను". అమూల్యమైన రక్తముచేత అనగా నిర్దోషమును నిష్కళంకము నగు గొఱ్ఱెపిల్లవంటి క్రీస్తు రక్తముచేత విమోచింపబడితిరని మీరెరుగుదురు గదా! (1 పేతురు 1 : 19). అలాగుననే "మనము పాపముల విషయమై చనిపోయి, నీతి విషయమై జీవించునట్లు ఆయన అనగా యేసుక్రీస్తు తానే తన శరీరమందు మన పాపములను మ్రానుమీద మోసికొనెను. ఆయన పొందిన గాయముల చేత మీరు స్వస్థత నొందితిరి" (1 పేతురు 2:25) అని బైబిలు మనకు తెలుపుచున్నది.

నీవు ఎంత ఘోర పాపివైనను సరే దేవుడు క్షమించును. ఆయన నమ్ముకున్న వారికి క్షేమమును, ఆశ్రయ దుర్గమునై యున్నాడు. నీ దోషములు దేవునికి అడ్డముగా వచ్చినను మీ పాపములు ఆయన ముఖమును మరుగుపరచినను, మీ చేతులు రక్తముచేతను, మీ వ్రేళ్ళు దోషముచేతను అపవిత్రపరచబడి యున్నను, మీ పెదవులు అబద్ధములు ఆడినను, మీ నాలుక కీడునుబట్టి మాట్లాడినను, మీ కాళ్ళు పాపము చేయుటకు పరుగులెత్తినను, మీ పాపములు మీ మీద సాక్ష్యము పలికినను, మీరు పాపమనే పంటను కోసియున్నను, మీ

నీతి క్రియలన్నియు మురికి గుడ్డలవలె కనిపించినను ఆయన మిమ్మును క్షమించగలడు. ఎందుచేత ననగా "రక్షింపనేరక యుండునట్లు దేవుని హస్తము కురుచకాలేదు. విననేరక యుండునట్లు ఆయన చెవులు మందము కాలేదు" (యెషయా 59:1). కాబట్టి ప్రియ చదువరీ! దేవుడు రక్షించుటకు సమర్థుడు. అందుచేత "నీవు రక్షింపబడునట్లు నీ హృదయములో నుండి చెడుతనమును కడిగివేసి కొనుము" (యిర్మీయా 4:14).

## ముక్తిమార్గము

నీవు నీ పాపముల నుండి విముక్తి పొందగోరినయెడల దేవుని వాక్యమును వినాలి. "కాగా వినుటవలన విశ్వాసము కలుగును. వినుట క్రీస్తును గూర్చిన మాటవలన కలుగును"(రోమా 10:17). అలా వినిన వాక్యమునందు విశ్వాసముంచాలి. "కాగా మీ పాపములలోనే యుండి మీరు చనిపోవుదురని మీతో చెప్పితిని. నేను ఆయనని (అనగా సజీవముగల దేవుని కుమారుడని) మీరు విశ్వసించని యెడల మీరు మీ పాపములలోనే యుండి చనిపోవుదురని యేసు చెప్పెను" (యోహాను 8:24). "విశ్వాసము లేకుండ దేవునికి ఇష్టుడై యుండుట అసాధ్యము. దేవునియొద్దకు వచ్చువాడు ఆయన యున్నాడనియు, తన్ను వెదకువారికి ఫలము దయచేయువాడనియు నమ్మవలెనుగదా!" (హెబ్రీ 11:6). వినిన వాక్యమునందు విశ్వాసముంచుటయే కాక మారుమనస్సును కూడ పొందాలి. మారుమనస్సు అనగా మనస్సుతోపాటు జీవితమును మార్చుకొనుట. "ఆ అజ్ఞాన కాలములను దేవుడు చూచి చూడనట్టుగా నుండెను. ఇప్పుడైతే అంతటను అందరును మారుమనస్సు పొందవలెనని మనుష్యులకు ఆజ్ఞాపించుచున్నాడు" (అపొ. 17:30). మారుమనస్సు పొందడమే కాకుండా యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని దేవుడు మృతులలోనుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల నీవు రక్షించబడుదువు.

యనగా నీతి కలుగునట్లు మనుష్యుడు హృదయములో విశ్వసించును. క్షణ కలుగునట్లు నోటితో ఒప్పుకొనును (రోమా 10:9-10). అలా ప్పుకున్న తరువాత నీ పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొం లి. "మీరు మారుమనస్సు నొంది పాపక్షమాపణ నిమిత్తము యేసు స్తు నామమున బాప్తిస్మము పొందుడి. అప్పుడు మీరు పరిశుద్ధాత్మ వరము పొందుదురు" (అపొ. 2:38). "నమ్మి బాప్తిస్మము ొందినవాడు రక్షించబడును. నమ్మనివానికి శిక్ష విధించబడును" మార్కు 16:16). "మనము పాపము చేయలేదని చెప్పుకొనినయెడల, మనను అబద్ధికునిగా చేయువారమగుదుము. మన పాపములను ము ఒప్పుకొనినయెడల ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును క సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును" యోహాను 1:9). కాబట్టి ఇంత గొప్ప రక్షణను నిర్లక్ష్యము చేసిన డల ఎలాగు తప్పించుకొందువు? (హెబ్రీ 2:3). "ఇదిగో ఇప్పుడే లి అనుకూలమైన సమయము, ఇదిగో ఇదే రక్షణ దినము" కొరింథి 6:2). "రేపేమి సంభవించునో మీకు తెలియదు. మీ జీవ మేటిది? మీరు కొంతసేపు కనపడి అంతలో మాయమైపోవు ఆవిరి వారే" (యాకోబు 4:14) అని దేవుని వాక్యము ఘోషించు ది, "గనుక నీవు తడవుచేయుట ఎందుకు? లేచి ఆయన నామ బట్టి ప్రార్థన చేసి బాప్తిస్మము పొంది నీ పాపములను కడిగివేసి ము" (అపొ. 22:16). అప్పుడు నీ పాపములనుండి విమోచింప కి దాసుడవగుతావు. "క్రీస్తుయేసు నందున్నవారికి ఏ శిక్షా లేదు" (రోమా 8:1).

— ఇసుకపట్ల ఇజ్రాయెల్, స్కూల్ ఆఫ్ ప్రీచింగ్,
కాకినాడ - 4.

# దేవుని కృప
## (The Grace of God)

భక్తుడైన తీతు తన పత్రికలో ఈలాగున వ్రాసాడు : "ఏల యనగా సమస్త మనుష్యులకు రక్షణకరమైన దేవుని కృప ప్రత్యక్షమై మనము భక్తిహీనతను ఇహలోక సంబంధమైన దురాశలను విసర్జించి శుభప్రదమైన నిరీక్షణ నిమిత్తము, అనగా మహాదేవుడును మన రక్షకుడును నైన యేసుక్రీస్తు మహిమయొక్క ప్రత్యక్షతకొరకు ఎదురు చూచుచు ఈ లోకములో స్వస్థబుద్ధితోను భక్తితోను బ్రదుకుచుండ వలెనని మనకు బోధించుచున్నది" (తీతు 2:11, 12).

మనము పాపమునుండి, దుర్నీతినుండి విడుదల పొందు నిమిత్తము దేవుడు మనయెడల తన కృపను ప్రత్యక్షపరచాడని తీతు చెప్పుచున్నాడు. కృప అనగా ఏదైనా మేలును మనం పొందడానికి అర్హులము కాకపోయినను దాన్ని పొందుట. **(Grace is unmerited favour or receiving a favour for which we have not worked).**

## రక్షించు కృప

మనం రక్షింపబడు నిమిత్తము దేవుని కృప ప్రత్యక్షమైనది అయితే రక్షింపబడుట అంటే యేమిటి? రక్షణ అంటే పాపముల క్షమింపబడుట యని అర్థము. "దేవుని కృపా మహదైశ్వర్యమునుబట్టి ఆ ప్రియునియందు ఆయన రక్తమువలన మనకు విమోచనము, అనగా మన అపరాధములకు క్షమాపణ మనకు కలిగియున్నది" (ఎఫెసీ 1:7) దేవుని కృప రక్షించు కృపయై యున్నది.

దేవుని కృపవలన రక్షణ మనదై యున్నది. ప్రేమవలన ఆయన మనపై దయ చూపించాడు. దేవుని కృప ప్రత్యక్షమయ్యింది అంటే అది ఆదినుండి దేవుని హృదయంలో యున్నదిగాని క్రీస్తు రాకతో అది ప్రత్యక్షమయ్యింది. మనుష్యులందరకు రక్షణకరమైన దేవుని కృప

స్తు రాకడలో ప్రత్యక్షమయ్యింది. మానవులందరు పాపరోగముతో ధపడుచున్నారు. దానికి విరుగుడుగా రక్షణ మానవు లందరికీ గ్రహించబడుచున్నది గాని అందరు దాన్ని అంగీకరించరు (హెబ్రీ :9, 2 పేతురు 3 : 9). రోగియైనవాడు మందు వాడితేనేగాని గుపడడు.

## బోధించు కృప

దేవుని కృప రక్షించునదియే గాకుండా, రక్షింపబడినవారి కది ధించు కృపయై యున్నది (మత్తయి 28 : 19, 20). మనం భక్తి తను ఇహలోక సంబంధమైన దురాశలను విసర్జించాలని అది ధించుచున్నది. భక్తిహీనత ఈ లోక పాపములకు మూలమై న్నది (ఆది 3:1-8). ఇహలోక సంబంధమైన దురాశ ఈ లోకపు నీతిని తెలియజేయుచున్నది. వీటిని మనమేలాగు విసర్జించాలి ? లతీ 2:20, ఎఫెసీ 6:14 ను చదువుము.

క్రైస్తవులు కొన్ని విసర్జించడమే గాక కొన్ని నేర్చుకోవాలి. రు స్వస్థబుద్ధితో జీవించుట నేర్చుకోవాలి. ఆత్మ విశ్వాసం, ఆత్మ గ్రహం వారి కవుసరం. క్రైస్తవులు నీతితో బ్రదుకాలి. ఇందులో ప్రాశస్త్యము యధార్థత మాత్రమే కాదు గాని క్రైస్తవులు భక్తిగల విక జీవితం జీవించాలి. వారు దేవునియెడల తమ విధులను నమ్మ కముగా నిర్వర్తించాలి.

ఈ లోకంలో క్రీస్తుయొక్క మొదటి, రెండవ రాకడల మధ్య స్తవ జీవితమున్నది. ఒక్కొక్కసారి అది కష్టతరంగా కనబడవచ్చు. తే విశ్వాసముతోకూడిన నిరీక్షణ దానిని ఆహ్లాదకరంగా చేస్తాది. స్తవ మార్గము రాజమార్గమే. పరలోక వెలుగులో అది వెలిగించ డి, దేవుని దూతలతో కాపాడబడుచున్నది. అందువలన దేవుని డు ఎవడు తనకుతాను సంపాదించుకోలేడు.

— L. E. రైట్.

# ఐక్యత కొరకు దేవుని ప్రణాళిక

## *( God's Plan for Unity )*

గత కొన్ని శతాబ్దములనుండి క్రైస్తవలోకం ఐక్యతకొరకు చేయుచున్న ప్రయత్నాలను మనం గమనించే యుందుము. క్రొత్త నిబంధన సంఘము స్థాపించబడిన కొన్ని వందల సంవత్సరముల తరువాత రోమన్ కేథలిక్కులు ఉద్భవించారు. పవిత్ర క్రైస్తవ్యమును పాడుచేయుటవలన కలిగినదే కేథలిక్కులమతము. కొన్నివందల సంవత్సరముల తరువాత కేథలిక్కుల తత్వంమీద మార్టిన్ లూథరు తిరుగబాటు చేసాడు. అయితే క్రొత్త నిబంధన క్రైస్తవ్యాన్ని పునరుద్ధరించుటకు బదులు విశ్వాస భ్రష్టత్వంవలన కలిగిన కేథలిక్కు సంఘాన్ని అతడు సవరించ ప్రయత్నించాడు. అందువలన కేథలిక్కు డినామినేషన్కు అనేక డినామినేషన్లను కలుపుటకు లూథరు యొక్క కృషి దోహదకారి అయినది. ఈ గొప్ప విభజనలవలన క్రీస్తు నిర్మించిన సంఘము గుర్తింపబడలేక పోయింది.

## క్రీస్తు ప్రార్థన

మానవులు దేవుని వాక్యమునకు బాహాటముగా ఎదురాడు జీవితాన్ని జీవించుటవలన ఈవిభజన ఈ ఇరవయ్యో శతాబ్దము వరకు కొనసాగుచు వచ్చింది. క్రీస్తు ప్రార్థించిన ప్రజలుగా ఉండకుండా మానవులు తమ విశ్వాస ప్రమాణములను బోధలను ఉండనిచ్చారు. యోహాను 17:20, 21 లో యేసు ఇట్లు ప్రార్థించాడు: "మరియు నీవు నన్ను పంపితివని లోకము నమ్మునట్లు, తండ్రీ నాయందు నీవును నీయందు నేనును ఉన్నలాగున వారును మనయందు ఏకమై యుండవలెనని వారికొరకు మాత్రము నేను ప్రార్థించుటలేదు; వారి వాక్యము వలన నాయందు విశ్వాసముంచు వారందరును ఏకమై యుండవలెనని వారికొరకును ప్రార్థించుచున్నాను".

మత సంబంధమైన సామరస్యతకొరకు ప్రజలు ప్రపంచములో పలుచోట్ల కూడుకొనుచున్నారు. అయితే మత సామరస్యతకొరకు ఎఫెసీ 4:4-6 లో దేవుడిచ్చిన ప్రణాళికను ప్రజలు బాహాటముగా నిర్లక్ష్యము చేయుట విచారకరము. అక్కడ ఈలాగు వ్రాయబడి యున్నది: "శరీర మొక్కటే, ఆత్మయు ఒక్కడే; ఆప్రకారమే మీ పిలుపు విషయమై యొక్కటే నిరీక్షణ యందుండుటకు పిలువబడితిరి. ప్రభువు ఒక్కడే విశ్వాసమొక్కటే, బాప్తిస్మ మొక్కటే, అందరికీ తండ్రియైన దేవుడు ఒక్కడే, ఆయన అందరికి పైగా ఉన్నవాడై అందరిలోను వ్యాపించి అందరిలో ఉన్నాడు".

## ఐక్యతకు ఏడు మూలాంశములు

ఒకే ఒక్క శరీరమున్నదని బైబిలు బోధించు దానిని మొదట గమనించుము. ఆ ఒకే శరీరము ఏమై యున్నది? కొలస్స 1:18 లో పౌలు ఇట్లు చెప్పాడు: "సంఘము అను శరీరమునకు ఆయనే శిరస్సు". అనేక శరీరాలున్నాయని డినామినేషన్ వారు చెబుతారు. అయితే ఒకే ఒక్క శరీరమున్నదని బైబిలు చెప్పుచున్నది! నీవు దేనిని అంగీకరిస్తావు?

రెండవదిగా ఒకే ఒక్క ఆత్మ ఉన్నదని బైబిలు బోధించుచున్నది. ఇది దేవుడైన పరిశుద్ధాత్మ. ఆత్మ మానవ శరీరానికేలాగు జీవం పోస్తాదో అలాగే పరిశుద్ధాత్మ క్రీస్తు ఆత్మీయ శరీరానికి జీవం పోస్తాది. రోమా 8:2 లో పౌలు ఇట్లనుచున్నాడు: "క్రీస్తు యేసునందు జీవమునిచ్చు ఆత్మయొక్క నియమము పాపమరణముల నియమమునుండి విడిపించెను. ఎట్లనగా ధర్మశాస్త్రము దేనిని చేయజాలక పోయెనో దానిని దేవుడు చేసెను".

మూడవదిగా ఒకే ఒక్క నిరీక్షణ యున్నది. నిత్యజీవప్రాప్తిపై ఈ నిరీక్షణ కేంద్రీకృతమై యున్నది. నిత్యజీవమును గూర్చిన నిరీక్షణను గూర్చి పౌలు తీతు 1:1 లో చెప్పాడు. "ఈ నిరీక్షణ నిశ్చలమును

స్థిరమునై మన ఆత్మకు లంగరువలె నుండి తెరలోపల ప్రవేశించుచున్నది" యని హెబ్రీ 6:19 లో వ్రాయబడినది.

నాలుగవదిగా, మనకు ఒకే ఒక్క ప్రభువున్నాడు. ఆయన ప్రభువులకు ప్రభువు (ప్రక 17:14). క్రీస్తు సంఘానికి మరొక ప్రభువు గాని, శిరస్సుగాని యెవడు లేడు. పోపులు, ప్రెసిడెంట్లు, పేట్రియార్కులు, ఆర్చిబిషప్పులు మొదలైన అట్టి భిన్నమైన సంఘ ప్రభుత్వాలు యేమీ బైబిలు అనుమతి బడసినట్టివి కావు.

అయిదవదిగా, ఒకే ఒక్క విశ్వాసమున్నది. పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధనిమిత్తము మీరు పోరాడవలెనని భక్తుడైన యూదా వ్రాసాడు (యూదా : 3). మతశాఖల ప్రపంచము అనేక విశ్వాసములను గూర్చి చెబుతుంది. బైబిలు అయితే ఒకే ఒక్క విశ్వాసమునుగూర్చి చెబుతుంది. నీవు యెవరిని నమ్ముతావు? నీవు దేనిని నమ్మి ఆచరిస్తావు?

ఆరవదిగా, ఒకేఒక్క బాప్తిస్మమున్నదని బైబిలు బోధించుచున్నది. ఆ ఒకే బాప్తిస్మము యొక్క విధానము ఒక్కటే - ముంచడము. బాప్తిస్మ మనగా నీటిలో ముంచుట లేక పాతిపెట్టుట, లేక సంపూర్తిగా కప్పివుంచుట యని అర్థము. కొలస్సయులు బాప్తిస్మమందు క్రీస్తుతో కూడ పాతిపెట్టబడినవారని కొలస్స 2 : 12 లో చెప్పబడింది. బాప్తిస్మము పొందగలిగినవాడు ఒక్కడే. అతడు క్రీస్తునందు విశ్వాసి (మార్కు 16 : 16). అతడు మారు మనస్సు పొందినవాడు (అపో.కా. 2:38). అతడు క్రీస్తునందలి తన విశ్వాసాన్ని ఒప్పుకోవాలి (రోమా 10 : 9, 10). బాప్తిస్మము ఒకేఒక్క కారణానికి పొందాలి. అది పాపక్షమాపణ కొరకు, లేదా పాపములు కడిగివేసికొనుటకు (అపో.కా. 2:38; 22:16).

చివరిగా, అందరికి తండ్రియైన ఒకే ఒక్క దేవుడున్నాడు. క్రైస్తవ్యము ఏకదైవ మతము. అనగా అది ఒకేఒక్క దేవుని సేవిం

చును. 1 తిమో 2:5 లో, ఒకే ఒక్క దేవుడున్నాడని పౌలు చెప్పాడు. 1 కొరింథీ 8:5, 6 లో పౌలు ఇట్లు వ్రాసాడు: "ఒక్కడే దేవుడు తప్ప వేరొక దేవుడు లేడనియు ఎరుగుదుము ... ఆకాశమందైనను భూమిమీదనైనను దేవతలనబడినవి యున్నను, మనకు ఒక్కడే దేవుడున్నాడు. ఆయన తండ్రి; ఆయననుండి సమస్తమును కలిగెను".

ప్రియచదువరీ, క్రైస్తవుల ఐక్యతకొరకు ఇది దేవుని ప్రణాళిక. ఇప్పుడు దీన్ని నీవెరుగుదువు గనుక క్రొత్త నిబంధన సంఘాన్ని పునరుద్ధరించుటకు క్రీస్తు సంఘములతో నీవు సహకరించుదువని మా ఆశయై యున్నది. వివరాలకు మీకు సమీపముగా యున్న క్రీస్తు సంఘాన్ని దర్శించండి. — జాన్ స్టేసీ.

---

## దేవుడు ఆరాధన లన్నిటిని అంగీకరించునా?

## *(Is All Worship Acceptable ?)*

మానవుడు ఆరాధించేవాడు. ఎప్పుడో ఒకప్పుడు అతడు దేవునికో లేక ఓ విగ్రహానికో తన భక్తిని చూపుతూ నమస్కరిస్తాడు. అయితే మానవుడు ఆరాధిస్తేనే సరిపోదు; అతడు నిజదేవుని సత్యమార్గంలో ఆరాధించాలి. ఆదికాండము నాలుగవ అధ్యాయంలో బైబిలులో రికార్డు చేయబడిన మొదటి ఆరాధన రెండు విధాలుగా యున్నది - వ్యర్థారాధన, సత్యారాధన. కయీను చేసిన ఆరాధన దేవునికి అంగీకార యోగ్యమైనది కాదు. అదేవిధంగా కయీను హేబెలు దినాలనుండి నేటివరకు ఆరాధించే ప్రతి వ్యక్తి దేవునికి అంగీకార యోగ్యమైనదో కాదో ఏదో ఒక ఆరాధనను చేయుచున్నాడు.

ఏథెన్సులోని విగ్రహారాధకులు తెలియని ఆరాధనను (Ignorant Worship) చేయుచుండిరి (అపో.కా. 17:23). దేవుని షరతులను

అవలంబించకుండానే వారు తమ ఇచ్ఛలను, భావములను అనుసరించు చుండిరి. ఈ రకమైన ఆరాధనను విద్యాహీనులే కాదు విద్యావంతులు కూడా చేయుచున్నారు. దేవుని వాక్యం యెడల తమకున్న అజ్ఞానాన్ని గూర్చి మారుమనస్సు పొందాలని ఏధెన్సు ప్రజలకు ఆజ్ఞాపింపబడింది (అపొ.కా. 17:30).

మానవ లిఖితపూర్వకమైన కేటకిజమ్‌లు, జపములు, ప్రమాణములు మొదలైన అట్టి మానవ కల్పిత పద్ధతులను బట్టి యున్న ఆరాధన వ్యర్థారాధనయే. అది బొత్తిగా పనికిరానిది. "మనుష్యులు కల్పించిన పద్ధతులు దైవోపదేశములని బోధించుచు వారు నన్ను వ్యర్థముగా ఆరాధించుచున్నారు" అని యేసు చెప్పాడు (మత్తయి 15:9). కయీను చేసిన ఆరాధన ఇట్టిదే. అతడు ఆరాధించవలసిన విధానాన్ని గూర్చి దేవుని ఆజ్ఞలకు లోబడుటకంటే తన స్వంత భావాలనే అనుసరించాడు. నేడుకూడా అట్టి ఆరాధనను చేయుచున్నవారు, చేసిన వారు లక్షలకొలది యున్నను, మానవుల ఆజ్ఞలు ఆరాధనను వ్యర్థం చేస్తాయని యేసు చేప్పాడు.

—జిమ్ మేసీ.

---

## క్రీస్తు మనస్సు కలిగి యుండుట

## *( Having the Mind of Christ )*

"క్రీస్తు యేసునకు కలిగిన యీ మనస్సు మీరును కలిగియుండుడి" (ఫిలిప్పీ 2:5). క్రీస్తు యేసు మనస్సు కలిగి యుండుట అంటే అర్థమేమిటి ? క్రీస్తు యేసుకు కలిగిన మనస్సు ఒకడు కలిగి యుంటే ఆత్మీయముగా అది అత్యున్నత స్థాయియే. క్రీస్తు యొక్క మనస్సు క్రొత్త నిబంధన పుటలలో బయలు పరచబడినది. ఈ దిగువ నుదహరించిన లక్షణాలు క్రీస్తు యొక్క మనస్సులో ఇమిడి యున్నవనుటకు సందేహాము లేదు :

1) ఆయన తలిదండ్రులకు విధేయుడై యుండెను (లూకా 2:51).

2) ఆయన ఆశ్చర్యకరమైన జ్ఞానము, వివేకము, కనికరము గల వ్యక్తి (మత్తయి 9:36).

3) పాపములేని వ్యక్తే అయినను బాప్తిస్మము పొందుటకు నిరాకరించలేదు (మత్త 3:14-17).

4) పరిశుద్ధ లేఖనాలను ఆయన 'దేవుని వాక్యమని' పిలిచాడు. దేవుని వాక్యంగా వాటిని అంగీకరించాడు (యోహాను 10:34-36).

5) పాత నిబంధన ప్రవక్తలు ఆత్మ ప్రేరితులని, వారి వ్రాతలు సత్యములని ఆయన నమ్మాడు, అంగీకరించాడు (మత్తయి 12:38-41).

6) దేవుని ఆరాధించుటకు ఆయన క్రమముగా సమాజమందిరమునకు వెళ్ళేవాడు (లూకా 4:16).

7) ఆయన తన జీవితంలోని ప్రతి సమస్యను, సవాలును ప్రార్థనతో ఎదుర్కొనేవాడు. ఆయన తరుచు ప్రార్థించేవాడు, ఒక్కొక్కసారి రాత్రింతా ప్రార్థించేవాడు (యోహాను 17).

8) క్షమించే మనస్సు ఆయనకు కలిగియుండెను. ఆయనను సిలువ వేసిన వారిని కూడ ఆయన క్షమించాడు (లూకా 23:34).

9) దుఃఖము, బాధ, మరణము ఆయన మీదికి వచ్చినప్పుడు ఆయన సణగలేదు గాని 'నా చిత్తముకాదు, నీ చిత్తమే సిద్ధించుగాక' యని ప్రార్థించాడు (లూకా 22:42).

10) అన్నిటి కంటె పైగా ఇతరులను రక్షించడానికి క్రీస్తు తన్ను తానే బలిగా అర్పించుకొన్నాడు. మానవమాత్రులకు రక్షణ సంకల్పించడానికి ఆయన తన పరలోక మహిమను సయితము విడనాడాడు (2 కొరింథీ 5:21).

11) మానవుల యెడల ఆయన చూపిన ప్రేమ ఏకైకమైనది, అపార మైనది, సాటిలేనిది (యోహాను 3:16).

12) అందువలన తండ్రియైన దేవుడు ఆయనకు అన్ని నామముల కంటె ఘనమైన నామము నిచ్చుటలో ఆశ్చర్యము లేదు (ఫిలిప్పీ 2:9).

నీకున్న మనస్సు ఎట్టిది? క్రీస్తు యేసును అనుకరించుము. క్రైస్తవుడంటే క్రీస్తులాగున్నవాడే. ఆయనయందు విశ్వాసముంచుము, నీ పాపముల విషయమై మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తం బాప్తిస్మము పొందుము. క్రీస్తును ధరించుకొని ఆయనలా ఎదుగుము.

—జేమ్స్ బర్టన్.

---

## దేవుడు పరిశుద్ధతనే ఇంకా కోరుచున్నాడు

## *( God still requires Purity )*

"నేను పరిశుద్ధుడనై యున్నాను గనుక మీరును పరిశుద్ధులై యుండుడని వ్రాయబడి యున్నది. కాగా మీరు విధేయులగు పిల్లలై మీ పూర్వపు అజ్ఞానదశలో మీకుండిన ఆశల ననుసరించి ప్రవర్తింపక మిమ్మును పిలిచినవాడు పరిశుద్ధుడై యున్న ప్రకారము మీరును సమస్త ప్రవర్తనయందు పరిశుద్ధులై యుండుడి" (1 పేతురు 1:16). సర్వాధిపతియైన దేవుడు పరిశుద్ధుడు గనుక ఆయనను వెంబడించు వారు తమ జీవితములయందు పరిశుద్ధులుగా ఉండవలెను. మానవులు తమ యిష్టము వచ్చినట్లు జీవించే రోజు ఇంకా రాలేదు. మానవుడు పాపములోనే జీవిస్తూ యుండడం మంచిదికాదు. అది దేవుని సంతోష పరచదు.

"మీ రీలాగు క్రీస్తును నేర్చుకొన్నవారు కారు" అని అపొ. పౌలు మొదటి శతాబ్దమునాటి ప్రజలకు విన్నవించాడు (ఎఫెసీ 4:20).

కావున మునుపటి ప్రవర్తన విషయములోనైతే మోసకరమైన దురాశలవలన చెడిపోవు మీ ప్రాచీన స్వభావమును వదలుకొని మీ చిత్తవృత్తియందు నూతన పరచబడినవారై నీతియు యథార్థమైన భక్తియు గలవారై దేవుని పోలికగా సృష్టింపబడిన నవీన స్వభావమును ధరించుకొనవలెను" (ఎఫెసీ 4:22-24).

## క్రీస్తు ననుసరించువారు మారుదురు

మానవులు క్రీస్తు తట్టు తిరిగినప్పుడు మార్పు పొందుతారు. వారు తమ పాత అలవాట్లలోను, దుష్కార్యములలోను ఇక జీవించరు. కొరింథు పురప్రజలు జారులు, విగ్రహారాధకులు, వ్యభిచారులు, ఆడంగితనముగలవారు, పురుషసంయోగులు, దొంగలు, త్రాగుబోతులు, దూషకులు, దోచుకొనువారై యుండిరి (1 కొరింథీ 6:9, 10). వారు క్రీస్తు నామమునను మన దేవుని ఆత్మయందును కడుగబడి పరిశుద్ధపరచబడినవారై నీతిమంతులుగా తీర్చబడిరి. గనుక తమ పాపములను గూర్చి ఇకవారు అపరాధులు కారు (1 కొరింథీ 6:11).

ఎఫెసు పురప్రజలు తమ పాపములచేతను అపరాధముల చేతను చచ్చినవారై తమ శరీరాశల ననుసరించి ప్రవర్తించుచుండిరి (ఎఫెసీ 2:1-3). క్రీస్తు కృప చేతవారు రక్షింపబడినప్పుడు వారు మార్పు పొందారు (ఎఫెసీ 2:8-10).

కొలస్సయ పట్టణప్రజలు అన్నిరకములైన అపవిత్రతలలో నడుచుకొంటిరి, జీవించిరి. దానినంతటిని వారు విసర్జించాలని చెప్పబడింది. వారు తమ ప్రాచీన స్వభావమును దాని క్రియలతోకూడ పరిత్యజించి నవీనస్వభావమును ధరించుకోవాలని హెచ్చరింప బడింది (కొలస్స 3:5-12).

## మానవులు పరిశుద్ధులుగా జీవించాలి

అన్యజనులు ఎంత భక్తిహీనతతో జీవించారో దాన్ని గూర్చి రోమా పురప్రజలకు హెచ్చరిక చేయబడింది. "వారు సృష్టికర్తకు

ప్రతిగా సృష్టమును పూజించి సేవించిరి" (రోమా 1:25). వారి పురుషులు స్త్రీలు కూడ కామతప్తులై స్వాభావికమైన ధర్మాన్ని విడిచి స్వాభావిక విరుద్ధమైనదాన్ని అనుసరించిరి (రోమా 1:26-28). అందువలన దేవుడు వారిని తమ అపవిత్రతకు, తుచ్ఛమైన అభిలాషలకు, భ్రష్టత్వానికి అప్పగించాడని పౌలు వ్రాసాడు (24, 26, 28 వచనములు). లైంగిక అపవిత్రతను దేవుడెన్నడు సహించలేదు.

థెస్సలోనికయలోని ప్రజలు లైంగిక దురాశలకు దూరముగా ఉండాలని, ప్రతివాడు పరిశుద్ధతయందు, ఘనతయందు తన ఘటమును ఎట్లు కాపాడుకొనవలెనో ఎరిగి యుండాలని హెచ్చరింపబడిరి (1 థెస్స 4:1-8). ఈ హెచ్చరికను ఉపేక్షించువాడు మానవుని కాదుగాని దేవునినే ఉపేక్షించుచున్నాడు.

కొలస్సయలోని వారు గట్టిగా ఇట్లు హెచ్చరింప బడ్డారు: "కావున భూమిమీదనున్న మీ అవయవములను అనగా జారత్వమును అపవిత్రతను కామాతురతను దురాశను విగ్రహారాధనయైన ధనాపేక్షను చంపివేయుడి. వాటివలన దేవుని ఉగ్రత అవిధేయుల మీదికి వచ్చును ... మీరు కోపము ఆగ్రహము దుష్టత్వము దూషణ మీ నోట బూతులు అను వీటన్నింటెని విసర్జించుడి. ఒకనితో ఒకడు అబద్ధమాడకుడి" (కొలస్స 3 : 5-8). క్రైస్తవులుగా మారిన ఈ కొలస్సయులు జాలిగల మనస్సు దయాళుత్వము వినయము సాత్వికము దీర్ఘశాంతము ధరించుకోవాలని హెచ్చరింపబడ్డారు. వారిలో ప్రేమ సమాధానము సమృద్ధిగా నివసింపజేయనీయాలి (కొలస్స 3:12-17).

## నేడు కూడా తేడాలేదు

దేవుడు మారలేదు, మానవుడు మారలేదు. మానవుడు ఈ పాపముల విషయమై ఇంకా అపరాధిగానే యున్నాడు. దేవుడు ఇంకా పరిశుద్ధుడుగానే యున్నాడు. మానవు డిదివరకు లాగానే ఇప్పుడు యున్నాడు; పాపి, అపవిత్రుడై యున్నాడు. దాని అతడు

మార్చవచ్చు. మానవుడు దేవుని సంతోషపరచగల పవిత్ర జీవితాని
జీవించగలడు.

అందువలననే మానవులు మారుమనస్సు పొందాలని అపొస్త
లులు ప్రకటించారు (అపొ. కా. 2:38). మానవులందరు ఎదుర్కొనే
తీర్పుదిన మొకటి యున్నది. మానవులందరినీ తీర్పు తీర్చే మానవు
డొకడున్నాడు — యేసుక్రీస్తు! (అపొ. కా. 17:30, 31).

"నేను పరిశుద్ధుడనై యున్నాను గనుక మీరును పరిశుద్ధులై
యుండుడని" ఆయన ఇంకా చెబుతున్నాడు.

—రోయ్ H. లేనియర్.

---

## దేవుడు యొక్క చిత్తము

## (*God and His Will*)

యేసుక్రీస్తు - ఇసుక మీద తన యిల్లు కట్టుకొనిన బుద్ధిహీనుని
కథ చెప్పుటకు ముందు "ప్రభువా ప్రభువా అని నన్ను పిలుచు ప్రతి
వాడును పరలోక రాజ్యములో ప్రవేశింపడుగాని పరలోకమందున్న
నా తండ్రి చిత్తప్రకారము చేయువాడే ప్రవేశించును" అని చెప్పెను
(మత్తయి 7:21).

ఉదాహరణకు: నేను నీకు ఒక పనిని చేయమని యిచ్చి ఆ
పని పూర్తిచేయవలసిన మార్గమును కూడా చెప్పాననుకోండి. నీవు
ఆ పనిని పూర్తిచేయుటకు నేను చెప్పిన మార్గమునకాక వేరొక మార్గ
ము అవలంబించిన యెడల, నేనైతే సంతోషంగా అంగీకరిస్తాను.
ఎందుకనగా నీవు ఆ పనిని పూర్తి చేయుటకు అవలంబించిన మార్గము
నాకు అనవసరం. కాని నీవు ఆ పనిని పూర్తిచేసినందుకు నాకు
సంతోషం. మరొకవిధంగా చెప్పాలంటే నీవు ఆపని పూర్తిచేసినం
దుకు నిన్ను ప్రశంసించెదను. కాని దేవుడు ఆయన యిచ్చిన మార్గము,
ఆజ్ఞలను అనుసరించవలసిన విషయములో ఈవిధము పనికిరాదు.

దేవుడు ఒకపనిని ఒక విధమున చేయమని చెప్పిన యెడల, మనము దానిని చేయునప్పుడు ఆయన యిచ్చిన విధముననే చేయవలెనని ఆయన అర్ధము. అలానే ఆయన కోరుతాడు. ఆయన యిచ్చిన మార్గమును ఈ క్రింది విధమున పరిశీలింతము.

పాత నిబంధన గ్రంథమందలి లేవీయ కాండము 10:1, 2 లో మనకు రికార్డు ఈ విధముగా నున్నది. "అహరోను కుమారులైన నాదాబు, అబీహులు తమ తమ ధూపార్తులను తీసికొని వాటిలో నిప్పులుంచి వాటిమీద ధూపద్రవ్యము వేసి, యెహోవా తమ కాజ్ఞాపింపని అన్యాగ్నిని ఆయన సన్నిధికి తేగా! యెహోవా సన్నిధినుండి అగ్ని బయలుదేరి వారిని కాల్చివేసెను. వారు యెహోవా సన్నిధిని మృతిబొందిరి". అదే కాండములో వారు చావకుండుటకు యిచ్చిన మార్గమును కూడా చూడగలము. "ధూపార్తెడు, నిప్పులను, తన పిడికెళ్ళతో పరిమళ ధూపచూర్ణమును తీసికొని అడ్డ తెరలోపలికి వాటిని తెచ్చి తాను చావకుండునట్లు అని యున్నది" (లేవియకాండము 16:12).

మోషే, అహరోనుల నాయకత్వమున ఇశ్రాయేలీయుల సర్వ సమాజము దేవుడు వారి కిచ్చిన దేశమునకు ప్రయాణమై పోవు మార్గములో సీను అరణ్యమునకు రాగా ప్రజలు కాదేషులో దిగిరి. ఈ స్థలములో దాహము తీర్చుకొనుటకు నీళ్లు లేవని మోషే, అహరోనులపై సణగసాగిరి. అప్పుడు బైబిలు రికార్డు ఈ విధముగా వున్నది. "అప్పుడు మోషే, అహరోనులు సమాజము ఎదుటనుండి ప్రత్యక్షపు గుడారము యొక్క ద్వారములోకి వెళ్ళి సాగిలపడగా యెహోవా మహిమ వారికి కనబడెను. అంతట యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను- నీవు నీకర్రను తీసికొని, నీవును నీ సహోదరుడైన అహరోనును ఈ సమాజమును పోగుచేసినప్పుడు అతడు వారినిచూచి - ద్రోహులారా! వినుడి; మేము ఈ బండలోనుండి మీ కొరకు నీళ్లు రప్పింపవలెనా! అనెను. అప్పుడు మోషే తన చేయియెత్తి రెండు మారులు తన కర్రతో

బండను కొట్టగా నీళ్లు సమృద్ధిగా ప్రవహించెను; సమాజమును పశువులును త్రాగెను. అప్పుడు యెహోవా మోషే, అహరోనులను చూచి మీరు ఇశ్రాయేలీయుల కన్నుల యెదుట నా పరిశుద్ధాత్మను సన్మానించునట్లు నన్ను నమ్ముకొనకపోతిరి గనుక ఈ సమాజమును నేను వారికిచ్చిన దేశములోనికి మీరు తోడుకొని పోరని చెప్పెను" (సంఖ్యాకాండము 20:6-12).

పైన చెప్పిన రెండు వృదంతముల యందును దేవుడు వారి కాజ్ఞాపించిన పనులు చేయుటకు నిరాకరించలేదు. దేవుడు వారి కాజ్ఞాపించిన పనిని చేయుటకు అంగీకరించిరి. కాని వారు ఆ పనిని చేయునప్పుడు దేవుని చిత్తప్రకారము చేయలేదు. నాదాబు, అబీహులు నిప్పు అనగా ఏ నిప్పైనా సరిపోవునని తమతమ ధూపార్తులను తీసికొని వాటిలో నిప్పులుంచి వాటిమీద ధూపద్రవ్యము వేసి, యెహోవా తమ కాజ్ఞాపింపని వేరే నిప్పును ఆయన సన్నిధికి తెచ్చి దేవుని చిత్తమును ఉల్లంఘించినట్లు గమనించగలము. వాస్తవమునకు దేవుడు ఫలాన నిప్పు అని ప్రత్యేకించి చెప్పినప్పుడు ఆ నిప్పు మాత్రమే ఆయనకు అంగీకారయోగ్యము. అలాగుననే రెండవ వృదంతమునందు దేవుడు మోషే అహరోనులను ఆ బండతో మాట్లాడమనెను. కాని మోషే అట్లు చేయక దేవుని చిత్తమునకు వ్యతిరేకముగా ఆ బండను కొట్టి తమ కార్యములను నెరవేర్చినందున దానికి తగిన ఫలితమును అనుభవించిరి. దేవుడు వారిని శిక్షించెను.

అదేవిధమున "ప్రభువా, ప్రభువా అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోక రాజ్యములో ప్రవేశింపడుగాని పరలోకమందున్న నా తండ్రి చిత్తప్రకారము చేయువాడే ప్రవేశించును" అని యేసు క్రీస్తు చెప్పినదానికి ఆయన అర్థమేమనగా ఆయన ఆజ్ఞలకు లోబడినట్లు మనము పొందక ఆయన చిత్తప్రకారము చేయుచున్నామా లేదా అను విషయము చూచుకొనవలెను. ఉదాహరణకు: ఒకడు దేవుని నమ్మినంత

మాత్రమున సరిపోదు. నమ్మి తనయొక్క పాపక్షమాపణ నిమిత్తము నీటిలో మునిగి బాప్తిస్మము పొందవలెనని బైబిలు బోధించుచున్నది (మార్కు 16 : 16, రోమా 6 : 3, 4; అపొ.కా. 2 : 38; అపొ.కా. 8:35-39). నీవు నిజముగా బాప్తిస్మము పొందియుంటే ఏ మార్గమున బాప్తిస్మము పొందావు? బైబిలు బోధించు మార్గమున క్రీస్తును నమ్మి బాప్తిస్మము పొందావా లేక చిన్నతనమున ఎవరన్నా నీకు చిలకరింపు బాప్తిస్మము యిచ్చారా? నీ పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందావా? లేక నీ యొక్క సాక్ష్యమును ప్రజలకు వెల్లడించుటకా? దేవుని ఆజ్ఞలను ఆయన చిత్తప్రకారమే నెరవేర్చవలెను. ఆయన చిత్తమునకు వ్యతిరేకముగా మనము ఒకటి కలుపరాదు, ఒకటి తీసి వేయరాదు (ప్రకటన 22 : 18, 19). — సన్నీ డేవిడ్, న్యూఢిల్లీ.

---

## దైవశక్తి - మానవ శక్తి

నాస్తికులకు, ఆస్థికులకు మధ్య ఈ దీర్ఘ పోరాటంలో అంతిమ విజయం ఎవరిది? యిది మానవులందరికీ ఆసక్తిని రేకెత్తించే ప్రశ్న. మానవుని విజ్ఞానము దినదినాభివృద్ధి నొందుచున్నది. అంతరిక్ష ప్రయోగములు, వైద్యరంగములో మానవుని ముందంజ యివన్నియు ప్రశంసనీయమైనవే. కాని మానవశక్తికి, దైవశక్తికి మధ్యనున్న వ్యత్యాసము గమనింపతగినది.

మానవుడు నేడు నాళికా శిశువు (Testtube Baby) జన్మించునట్లు ప్రయోగములు చేసి సఫలుడయ్యెను. పరీక్షనాళిక (Testtube)లో అతడు ఒక స్త్రీ అండమును, పురుషుని వీర్యకణములను తీసికొని అందు సంయోగపరచి, మరల ఆ సంయోగ పదార్థమును స్త్రీ గర్భములో ఉంచి, ఈ విధముగా నాళికాశిశువు జన్మమునకు కారకుడయ్యెను. ఇందు మనము ఆలోచించవలసినది ఒకటున్నది. ఇక్కడ మానవుడు జీవపదార్థమును సృష్టించలేదు, తయారు చేయలేదు. స్త్రీ పురుషులలో జీవ

పదార్థమును సేకరించి, సంయోగపరచెను. ఆ జీవపదార్థమును సృజించిన దెవరు ?

మానవుడు ఒకనిర క్తము మరొకరికిచ్చి తాత్కాలికముగ ఒకని బ్రతికించవచ్చును. కాని ర క్తమును కృత్రిమముగా తయారు చేయలేడు. ర క్తమును చెడిపోకుండ నిలువచేయ గలుగు జ్ఞానము మానవుడు సంపాదించెను. అయితే ఈ ర క్తము అందలి పదార్థములతో ఎవరు చేసిరి ?

మానవుడు కృత్రిమముగా గోధుమగింజలను తయారు చేసెను. అందు పోషక పదార్థము లన్నియు ఉండునట్లు దానిని తయారుచేసెను. కాని అందు జీవపదార్థము నుంచలేక పోయెను, అయితే గోధుమగింజలో జీవపదార్థ ముంచిన దెవరు ?

మానవుడు చంద్రమండలముపై కాలు మోపగలిగెను. అక్కడికి చేరగలిగిన మానవుడే గొప్పవాడైనప్పుడు, ఆ చంద్రమండలమును అక్కడ ఉండునట్లు శాసించినవాని శ క్తి ఎంతటిదో ?

సృష్టిలో మానవుడు కనుగొన్న మర్మములు చాలా తక్కువ. మనము కనుగొన వలసినవి ఎన్నో ఉన్నవని ఈ విషయము శాస్త్రజ్ఞులందరు ఒప్పుకొందురు.

భూమి గుండ్రముగా ఉన్నదని చెప్పినవాడు జ్ఞాని అయితే, నరుకు నివాస యోగ్యముగ దానిని చేసినవాడు సర్వ శ క్తిమంతుడే కదా!

"ఆయన (దేవుడు) అందరికిని జీవమును ఊపిరిని సమ స్తమును దయచేయువాడు" (అపొ. కా. 17:25).

—E. K. V. ప్రసాదరావు, చెయ్యేరు.

## తీర్పునుగూర్చి బైబిలు ఏమి బోధించుచున్నది ?

**A.** మరణము తరువాత తీర్పు వచ్చును. "మనుష్యులొక్కసారే మృతి పొందవలెనని నియమింపబడెను; ఆ తరువాత తీర్పు జరుగును" (హెబ్రీ 9:27).

**B.** అందరు తీర్పు యెదుట ప్రత్యక్షము కావలెను. "ఎందుకనగా తాను జరిగించిన క్రియల చొప్పున, అవి మంచివైనను సరే చెడ్డవైనను సరే, దేహముతో జరిగించిన వాటి ఫలమును ప్రతివాడును పొందునట్లు మనమందరమును క్రీస్తు న్యాయపీఠము ఎదుట ప్రత్యక్షము కావలయును" (2 కొరింథి 5:10).

**C.** క్రీస్తు అందరికి తీర్పు తీర్చు నిమిత్తము ఒక దినము నిర్ణయించబడెను. "ఎందుకనగా తాను నియమించిన మనుష్యునిచేత నీతి ననుసరించి భూలోకమునకు తీర్పు తీర్చబోయెడి యొక దినమును నిర్ణయించి యున్నాడు. మృతులలో నుండి ఆయనను లేపినందున దీనిని నమ్ముటకు అందరికిని ఆధారము కలుగజేసియున్నాడు" (అపొ.కా.17:31).

---

Regd. No. H/KD—45/KD.H.O.

*From*
**SATYA WAKKU**
P.O. Box. 80
KAKINADA–533 001

**To**

..............................
..............................
..............................
..............................